# గేట్వే బైబిల్ అకాడమీ 29 ఏప్రిల్

## 7వ వారం క్రైస్తవ నాయకత్వం - దేవుడిచ్చిన దర్శనాన్ని సొంతం చేసుకొనుట (1వ బాగం)

**పరిచయం - దర్శనం యొక్క అవసరత ఏమిటి?**

ఇప్పుడు ఒక సన్నివేశాన్ని ఊహించుకోండి. ఒక సాధారణ సాయంత్రం, ఒక చిన్న పిల్లవాడు తన భోజనం తరువాత ఆడుకుంటున్నాడు. అతని తండ్రి వేరే పనుల్లో పడిపోయి, సమయాన్ని గమనించలేకపోయాడు. అప్పటికే చంద్రుని కాంతి కిటికీలగుండా లోనికి ప్రకాశిస్తూ ఉంది. అమ్మ సమయాన్ని గుర్తించి 'జిమ్మీ, పడుకునే సమయం అయ్యింది. పైకి వెళ్లి పడుకో, కొంత సమయంలో నేను వచ్చి సర్దుతాను' అని చెప్పింది.

ఐదు సంవత్సరాల పిల్లలులాగా, ఆ సమయంలో లేచి ఉండి, ఆడుకోగాలిగినా, జిమ్మీ నిర్భందించబడ్డాడు. అయినప్పటికీ విధేయుడై, తన పడుకోవడానికి వెళ్ళిపోయాడు. ఒక గంట తర్వాత తాను ఏమి చేస్తున్నాడో చూడటానికి, అతని తల్లి వచ్చి ఏమి చూసింది? ఆ పిల్లవాడు చంద్రుని కాంతి కిటికీ గుండా ప్రకాశించే దృశ్యాన్ని సూక్ష్మంగా పరిశీలిస్తూ ఉండటం చూచి, ఆమె ఆశ్చర్య పొయింది.
'ఏమి చేస్తున్నావు జిమ్మీ?'
'చంద్రుణ్ణి చూస్తున్నాను, మమ్మీ'
'ఇప్పుడు పడుకునే సమయం అయ్యింది బిడ్డ'
కనుక ఆ పిల్లవాడు అయిష్టంగా పడుకొని, తన తల్లితో ఈ విధంగా వ్యాఖ్యానించాడు 'ఒకరోజు, ఆ చంద్రునిపై నేను నడువబోతున్నాను తెలుసా' అని.

32 సంవత్సరాల తర్వాత, ఆ రాత్రి ఆ కల తనలో నాటబడటం, మరియు తన మోటారు బైక్ ప్రమాదంలో కుప్పకూలి తన శరీరం లోని ప్రతీ ఎముక విరిగిపోయినప్పటికీ, అద్భుతంగా బ్రతికి బయటపడిన, James Irwin  గా ప్రసిద్ధి చెందిన జిమ్మీ చంద్రునిపై అడుగుపెట్టాడు. కలయొక్క నెరవేర్పును పొందిన ఉదాహరణలలో ఇదొకటి.

గుండెపోటు రాకముందు 20 సంవత్సరాలు James Irwin 'Goodwill  Ambassodor ' గా పనిచేసాడు. అతను వ్యాఖ్యల్లో ప్రసిద్ధి చెందిన Wikipedia లో ఉన్న ఒకటి ఏమిటంటే 'యేసు ఈ భూమిపై నడుచుట అనేది ఒక మనిషి చంద్రునిపై నడవడం కంటే చాల ప్రాముఖ్య మైనది'.

నీవు నాయకత్వపు స్థాయిలో వుంటే, నీకు దర్శనం చాల అవసరం. ఇంకోమాటల్లో చెప్పాలంటే, ఇతరులను ఎక్కడికి నడపాలో, ఎలా నడపాలో వారికి తెలిసి ఉండాలి. నాయకత్వం యొక్క భావమే నడిపించుట. కాని ఎక్కడికి నడిపించాలి? కాబట్టి నాయకునికి లక్ష్యం మరియు ఎక్కడి కి నడిపించాలో తెలిసి ఉండాలి. అప్పుడు ఆ మార్గం ఇంకా స్పష్టంగా తెలుస్తుంది. దర్శనం లేకపోతే, వెళ్ళవలసిన మార్గం తెలీదు, అది తుదకు నిరీక్షణ లేని పరిస్థితికి దారి తీస్తుంది. అది గుండ్రంగా తిరిగే ఒక అంతులేని ప్రయాణం అవుతుంది.

దీన్ని ఒక వ్యక్తిగత కోణంలో చూద్దాం. GCSE పరీక్షలకు సిద్ధమవుతున్న ఒక పాఠశాల చదువును పూర్తిచేసుకోబోతున్న విద్యార్థినిని '10 సంవత్సరాల వ్యవధిలో నీవు ఏమి చేయాలి అనుకుంటున్నావు?' అని అడిగితే నాకు ఉద్యోగం కావాలి, అని చెప్పకుండా నా జీవితంతో నేనేమి చేయాలి అనే ప్రశ్నతో మొదలు పెట్టాలని John Crystal సలహా ఇస్తారు. జీవిత ప్రగతి కొరకు సలహాలిచ్చే Buck  Blessing ఈ విధంగా చెప్పారు 'ఏమి చేయాలో ఆలోచన లేని వ్యక్తిని నడిపించడమే చాలా కష్టమైనది'.

క్రైస్తవ నాయకత్వంలో కేంద్రం ఏమిటంటే, దేవుడు నిన్ను ఎక్కడికి తీసుకెళ్ళాలి అని అనుకుంటున్నారో అడిగి తెలుసుకోవడం. దాని జవాబును నాయకుడు గుర్తించాల్సిన అవసరం ఉంది. దానినే దర్శనం అంటారు. తత్ఫలితంగా, దర్శనం యొక్క బలమైన అంశం ఏమిటంటే, అది మనం మన జీవితాలలో లేక సంఘంలో తీసుకోవాల్సిన నిర్ణయాలకు ఒక కొలతలాంటిది. కనుక, ఎప్పుడైనా ఒక సమస్య గురించి చర్చించుకోవాల్సి వస్తే, ఈ విషయం మనకివ్వబడిన దర్శనంతో కలిసి ఉందా లేదా అని ప్రశ్నించుకోవాలి.

ఇంకా ముందుకెళ్తే, 'ప్రతి స్థానిక సంఘంలో, ప్రతీ నాయకునికి సమయం మరియు వనరులు పరిమితంగా వుంటాయి. కనుక ప్రాధాన్యతలు పెట్టుకోవడానికి ఈ దర్శనం ఎంతో సహాయపడుతుంది. త్వరగా పరిష్కరించుకోవడానికి ఒకదాని మీద నుండి ఇంకో దాని మీదకు దూకడం చాల సులభం. కాని దర్శనం దీర్ఘకాలం ఉండే వాటిపై దృష్టి పెట్టేలా చేస్తుంది. దీనివల్ల ఇంకో గొప్ప ప్రయోజనం ఉదా: స్థానిక సంఘంలో దర్శనం సఖ్యత, లక్ష్యమును కలిగిస్తుంది. ఒకసారి ఓడల గుంపు యొక్క సారధి గురించి ఆలోచిద్దాం. ఒకో ఓడకు దాని స్వంత సారధి ఉన్నప్పటికీ, అన్నీ ఒకో దశలో ప్రయాణిస్తూ ఉన్నప్పటికీ, ఒకో ఓడకు ఆ గుంపులో రకరకాల పాత్రలు ఉన్నాయి. అయినప్పటికీ అన్నింటికీ కలిపి మొత్తం మీద ముఖ్య అధిపతి యొక్క ఆదిపధ్యం క్రింద సఖ్యత, ఒకే లక్ష్యం ఉన్నాయి. వచ్చే రెండు సమావేశాల్లో, దేవుడిచ్చిన దర్శనాలను ఎలా సొంతం చేసుకోవాలి అనే దానిని పరిగణించుకుందాం.  ఈ దర్శనం విభిన్న రీతులు అయినప్పటికీ ఏకీకృత విధానంలో దేవుణ్ణి సేవించుటకు మనుష్యులను పంపిస్తుంది. దర్శనం స్ఫూర్తిని కలిగించి, శక్తిని విడుదల చేస్తుంది. దర్శనం ఏ వనరులు మన పనికి అవసరమో తెలుసుకునేలా చేస్తుంది. ఉదా: డబ్బు ఎప్పుడూ దేవుడిచ్చిన దర్శనాన్ని వెంబడిస్తుంది. James Hudson Taylor ఒకసారి ఈ విధంగా చెప్పారు. 'దేవుని పనిని, దేవుని విధానంలో చేసినప్పుడు, ఆ పనికి దేవుని సరఫరాలో లోటు ఉండదు'. చివరికి, దేవుని దర్శనం తిరిగి దేవునికి మహిమను తీసుకొస్తుంది.

ఒకపెద్ద భవన నిర్మాణ స్థలంలో పనిచేస్తున్న ముగ్గురు వ్యక్తులను ఒక సందర్శకుడు వారు, అక్కడ ఏ పని చేస్తున్నారో అడిగే ఒక కథ గురించి చెబుకుందాం. అలా అడిగినప్పుడు మొదటి వ్యక్తి అలసటతో 'నేను ఈ రాయిని మలుస్తున్నాను' అని చెప్పెను. రెండవ వ్యక్తి 'ఈ మూలలో సరిపోయే లాగ ఈ భాగాన్ని కోస్తున్నాను' అని చెప్పెను. మూడవ వ్యక్తి ఆత్మ గౌరవంతో తలపైకెత్తి ఈ విధంగా చెప్పెను 'Sir Christopher Wren ఒక కేథడ్రాల్ కట్టడానికి సహాయం చేస్తున్నాను' అని.

దర్శనం యొక్క ఉద్దేశ్యం ఏమిటి? తన సంఘాన్ని నిర్మించే గొప్ప నిర్మాణ వేత్త అయిన యేసుక్రీస్తుకు సహకరించడానికి ఇవ్వబడ్డ దైవదర్శనం ద్వారా అది అమలు చేయడం కంటే గొప్ప లక్ష్యం ఇంకేముంది?

**దర్శనం యొక్క ఉదాహరణలు**:

దర్శనం యొక్క సారాన్ని ఇంకా లోతుగా అర్ధం చేసుకొనుటకు, కొన్ని ఉదాహరణలు చూద్దాం. ఇవి కొన్ని లౌకిక ఉదాహరణలు. Walt Disney యొక్క దర్శనం చాలా సులువైనది. 'మనుష్యులను సంతోషపెట్టడం'. 1960 ల్లో, NASA వారి దర్శనం సాధారణమైనది అయినప్పటికీ విస్మయ స్పూర్తిని కలిగిస్తుంది 'ఈ దశాబ్దం చివరిలోగా ఒక వ్యక్తిని చంద్రునిపై పెట్టాలి'. Boeing దర్శనం 'ఈ ప్రపంచాన్ని Jet యుగంలోనికి తీసుకెళ్ళాలి'. ఇటీవల 2012 లో లండన్ లో విజయవంతంగా వేలంపాట జరిగిన Olympic మరియు Para Olympic ఆటల్లో ఆ బృందం వారు ఈ విధమైన దర్శనాన్ని కలిగి ఉన్నారు. 'ఈ ప్రపంచంలోనే ఉన్న యువకుల యొక్క ఊహలను సంగ్రహించి స్పూర్తినిచ్చే ఆటలు ఏర్పాటు చేయాలి మరియు అవి శాశ్వతంగా చరిత్రలో మిగిలిపోయేలా ఉండాలి' అని.

క్రైస్తవ్యం వ్యవస్థాపకుని గురించి చూద్దాం. మార్కు సువార్తలో, యేసు క్రీస్తు ప్రభువు వారి ప్రసంగంలోని మొదటి మాటలు ఈ విధంగా ఉన్నాయి 'కాలము సంపూర్ణమైయున్నది, దేవుని రాజ్యము సమీపించి యున్నది; మారుమనస్సు పొంది సువార్త నమ్ముడని చెప్పుచు దేవుని సువార్త ప్రకటించుచు..'( మార్కు 1:15). క్రొత్త నిభందన లో దేవుని రాజ్యం యొక్క దర్శనాన్ని మనం చూడగలుగుతాం. యేసు దేవుని రాజ్యమును గూర్చి 'అది విత్తనములన్నిటిలో చిన్నదే గాని పెరిగినప్పుడు కూర మొక్కలన్నిటిలో పెద్దదై ఆకాశ పక్షులు వచ్చి దాని కొమ్మలయందు నివసించునంత చెట్టగును' అని చెప్పెను (మత్తయి 13:32), దేవుని రాజ్యమును గూర్చి యేసు యొక్క దర్శనం అది సుదూరంగా ప్రయాణించి, అన్ని సంఘాలలో వ్యాప్తి చెంది ఆదరణ, రక్షణ మరియు ఆశ్రయమును ఇచ్చేది అయివుండాలి. అయినప్పటికీ అది అంతా ఒక చిన్న ఆవగింజ తో మొదలయ్యేది, 'అన్ని గింజల్లో కంటే చిన్నది' అని యేసు చెప్పెను (మత్తయి 13:31)

దేవుని రాజ్యం యొక్క వార్తను (సువార్తను) వ్యాపింపజేయాలి అనేదే యేసు యొక్క ముఖ్య లక్ష్యం. మత్తయి సువార్తలో, ఈ లోకాన్ని వదిలి వెళ్ళిపోయే ముందు యేసు యొక్క ఆఖరి మాటలు ఈ విధంగా ఉన్నాయి ' అయితే యేసు వారియొద్దకు వచ్చి పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధి కారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు, నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించి తినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను.' (మత్తయి 28:18-20)

ఈ యేసు ప్రభువు యొక్క దర్శనాన్ని అందరికి అందజేస్తూ ముగించడానికి క్రైస్తవ సంఘానికి ఇవ్వబడిన దైవిక ఆదేశం ఇది. దర్శనం అనేది నేరవేర్చబడేది లేక ఆ పరిశుద్ధ గ్రంధ దర్శనాన్ని పొడిగించేదై ఉన్నది. పరిశుద్ధ గ్రంథంలో మొదట్లో ఈ దర్శనం అబ్రహామునకు ఇవ్వబడింది 'యెహోవానీవు లేచి నీ దేశమునుండియు నీ బంధువుల యొద్దనుండియు నీ తండ్రి యింటి నుండియు బయలుదేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్లుము. నిన్ను గొప్ప

జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామ మును గొప్ప చేయుదును, నీవు ఆశీర్వాదముగా నుందువు. నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను; నిన్ను దూషించువాని శపించెదను; భూమియొక్క సమస్తవంశ ములు నీయందు ఆశీర్వదించబడునని...' ఆదికాండం 12:1-3. తరువాత ప్రభువు, అబ్రహాముని వెలుపలికి తీసుకొచ్చి 'మరియు ఆయన వెలుపలికి అతని తీసికొని వచ్చినీవు ఆకాశమువైపు తేరిచూచి నక్షత్రములను లెక్కించుటకు నీ చేతనైతే లెక్కించుమని చెప్పినీ సంతానము ఆలాగవునని చెప్పెను. ' ఆదికాండం 15:5

సర్వలోకానికి వెళ్లి సువార్తను ప్రకటించుమని సంఘమును నియమించిన అబ్రహాము సంతతి అయిన యేసు లో ఆ దర్శనం నేరవేర్చబడటం చూస్తాం. ఆ యొక్క దర్శనం నెరవేర్పు కొరకు క్రైస్తవ సంఘాలు ఇంకా నెమ్మదిగా పనిచేస్తున్నాయి (మత్తయి 28:18-20). ఆ దర్శనం ఎప్పుడైతే సంపూర్తి చేయబడుతుందో, అప్పుడు పరిశుద్ధ గ్రంధంలో ఉన్న, పాతవి గతించి, కొత్త భూమి కొత్త ఆకాశం అనే అతి పెద్దదైన దర్శనం ఆవిష్కరింపబడుతుంది. అపోస్తులుడైన యోహాను దానిని ఈ విధంగా వర్ణించారు 'మరియు నేను నూతనమైన యెరూషలేము అను ఆ పరిశుద్ధపట్టణము తన భర్తకొరకు అలంకరింపబడిన పెండ్లికుమార్తెవలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగి వచ్చుట చూచితిని. అప్పుడుఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ ఉన్నది, ఆయన వారితో కాపుర ముండును, వారాయన ప్రజలైయుందురు, దేవుడు తానే వారి దేవుడైయుండి వారికి తోడైయుండును. ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు, మొదటి సంగతులు గతించి పోయెనని సింహాసనములోనుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని.' (ప్రకటన గ్రంధము 21:2-4)

అబ్రహామునకు ఇవ్వబడిన దర్శనాన్ని కొనసాగింపచేయడానికి యేసు, స్థానిక సంఘాన్ని నియమించారు. దానిని ముందుకు నడిపిస్తూ అంత్యదినాల్లో ఆ అంతిమ దర్శనాన్ని నెరవేర్చడానికి, సంఘంలో పెరుగుదల, శిష్యరికం, అందరికి సువార్తను అందజేసే కార్యక్రమాలు వలననే సాధ్యం. ఒకవేళ సంఘం దీన్ని కొనసాగించకపోతే క్షీణత, స్తబ్దత ఏర్పడతాయి.

**దర్శనాన్ని గుర్తించుట:**

దేవునిచే ఇవ్వబడిన దర్శనాన్ని గుర్తించుట ఎలా? దానికి సులభమైన సూత్రం ఏమి లేదు కాని కొన్ని ప్రాముఖ్యమైనవి పరిగణలోనికి తీసుకొనుట మంచిది. నీ యొక్క సంఘంలో కాని లేక నీ చిన్న కూడికల్లో కాని లేక సంఘ వ్యవస్థలో కాని నీవు ఏమి జరగాలని ఆశిస్తున్నావు? అనే సులభమైన ప్రశ్నతో దీనిని ప్రారంభించవచ్చు. లేక వచ్చే 5 సంవత్సరాల సమయంలో నీ సంఘం ఎలా ఉండాలని ఆశిస్తున్నావు? ప్రస్తుతం నీవు ప్రతికూల సమస్యలను ఎదుర్కొనుచున్నవేమో . ఏ సమస్య నీలో దేవుడిచ్చిన దర్శనాన్ని గుర్తించాలనే కదలికను కలిగిస్తుంది? ఏదో ఒకటి జరగాలి అనే ఆలోచనలు కలిగించే నీకున్న ఫిర్యాదాలు ఏమిటి? పరిగణలోనికి తీసుకోవాల్సిన ఇంకొక విషయం ఏమిటంటే వినడం. నీకు ఇవ్వబడిన పనిచేయు శక్తి గలిగిన దర్శనం ఎక్కడ కార్యరూపం దాల్చుతుంది అనేది నీవున్న సందర్భాలద్వార విను. సమాజం లోని వ్యక్తులు అలానే సంఘంలోని వారి మాటలు విను వారు చెప్పేది (లేక చెప్పనిది) ఏదైనా నీ హృదయంలో లేక మనస్సులో ఉన్న భారాన్ని కలుపుతున్న భావం ఏదైనా అనిపిస్తుందా?

పరిశుద్ధ గ్రంథంలోని దేవుని వాక్యాన్ని ధ్యానిస్తూ, దేవుణ్ణి సరైన మార్గంలో నడిపించుమని అడగాలి. దేవుడు తన వాక్యానికి విరుద్ధమైన దర్శనాన్ని ఎప్పుడూ బయలుపరచడు. అది మాత్రం చాల ఖచ్చితమైనది. నిన్ను నీవు సంపూర్ణంగా ఆయనకు సమర్పించుకుంటూ, ప్రార్ధనలో దేవుని వెదుకు. నీవు ప్రార్ధన చేస్తుండగా, దేవుడు నీ మనస్సుకు ఎలాంటి ఆలోచనలు ఇస్తారో గమనించుకుంటూ, వాటిని నీ హృదయముపై ముద్రించుకో. ఈ ప్రక్రియగుండా వెళుతూ, ఆ ఆలోచనలను డైరీ లో గాని లేక ఒక పుస్తకంలోగాని వ్రాసుకొని భద్రపరుచుకో. దానికి సంబంధించిన పుస్తకాలు చదువుతూ మరియు నీకు అత్యంత సన్నిహిత స్నేహితులతో వాటిని పంచుకో. దర్శనాలను గుర్తించుట ఇంకా లోతుగా రెండవ భాగంలో చూద్దాం. అంతలోపుల దర్శనాన్ని గుర్తించడానికి ప్రయత్నం చేద్దాం. James Lawrence దర్శనం ఈ విధంగా ఉండటం అవసరం అని వ్రాస్తూ 'అది అర్థమవ్వడానికి సరిపడేంత ముక్కుసూటిగా ఉండాలి, ఉలిక్కిపడేంత ఉత్తేజపరిచేదిగా ఉండాలి, మార్గాన్ని చూపించడానికి సరిపడేంత స్పష్టమైనదై ఉండాలి, గుర్తించుకో గలిగేంత సులభమైనదై ఉండాలి' అని చెప్పెను.

## Gateway (గేట్వే) యొక్క ప్రాథమిక దర్శనం:

ఒక దర్శనాన్ని ఆధారం చేసుకొని, 2011 లో గేట్వే ప్రారంభించడం జరిగింది. మెథడిస్ట్ సంఘం నుంచి కొంతమంది సమూహం కొత్త సంఘాన్ని స్థాపించాలనే బలమైన కోరికతో బయటకు వచ్చిన సందర్భం అది. కొత్త ప్రారంభాలతో మొదలైన వేదాంతంతో వున్న అసలైన దర్శన పత్రం ఈ విధంగా ఉంది.

## Gateway (గేట్వే) యొక్క ప్రాథమిక దర్శనం (2011)

వేదాంతము - పరిశుద్ధ గ్రంథంలో ఎంతో ఉంది - ఎక్కడనుండి మొదలు పెట్టాలి. యెషయా 49:6 cf , అపోస్తులుల కార్యములు 1:8. మత్తయి 13:33, 16:18, 28:16-20, లూకా 13:18-19, యోహాను 20:21, అపోస్తులుల కార్యములు 2:42-47 cf 5:12-14 - వీటిని ప్రారంభ సూత్రాలుగా చూద్దాం.

## ఫిర్యాదులు:

- యేసుకోసం సంపాదించ వలసినంత మనుష్యులను సంపాదించుట లేదు.
- మొట్టమొదట ఒక ఉద్యమంగా ఉన్న సంఘం ఇప్పుడు ఒక సంస్థలా సంకెళ్ళు వేస్తుంది - సంఘ శిరస్సు అయిన యేసు ప్రభువు వారి అధికారం క్రింద ఒక స్థానిక సంఘంగా పనిచేయుటకు స్వాతంత్ర్యం మరియు నమ్రత మాకు అవసరం.
- విభాగాలు, పుకార్లు మరియు మత భ్రష్టత వలన మేము ఆటంకపరచబడ్డాం. క్రీస్తులో మరియు ఆయన సువార్తలో మాకు ఐక్యత అవసరమైంది.
- మేము మూలాలతో సంబంధం కోల్పోయాము (ఆదిమ మెథడిస్ట్ సంఘం ఉద్యమం) దేవునిచే సమకూర్చబడి లేఖనాలద్వారా పరిశుద్ధతను ప్రపంచంలో సువార్తను ప్రకటించుట ద్వారా వ్యాపింప చేయుట (Deed of Union). మనము అసలైన పని చేసేవారంగా ఉండాలి గాని మత సంబంధమైనట్టుగా కాదు.

## నివారించుట:

- ఒక మూసలో వెళ్ళిపోయే మనస్తత్వం - ఇంకో సంఘాన్ని చూచి వారిని అనుకరించే నటన మనం చేయలేము (మన చుట్టూ ఉన్న మంచి మాదిరి నుంచి నేర్చుకోవచ్చు, కాకపోతే). క్రీస్తులో మనం మనలానే ఉంటూ, ఇతరులనుంచి నేర్చుకోవాలి. సభ్యులలో ఉన్న తలాన్తులు మరియు ప్రస్తుత కాలానికి అనుగుణంగా వాటిని ఉపయోగిస్తూ సహజంగా ఉండాలి. నీవు నీవుగా వుండు. నీ సొంత ధోరణి అభివృద్ధి చేసుకో.
- మబ్బుగా ఉన్న దర్శనం - ప్రతి ఒక్కరికి, స్పష్టంగా అర్ధమయ్యేలా దర్శనాన్ని మనం వ్యక్తీకరించాలి.
- భవనాల నిర్మాణాలలో నిమగ్నమవుట - సంఘం అనేది మనుష్యులు మరియు సంబంధాల యొక్క కలయిక. సంఘానికి భవనం అనేది ముఖ్యమైనదే , కాని అది సంఘాన్ని వినియోగించుకోకూడదు. ఒకవేళ ఇంకో స్థలానికి మారాలంటే దానికి కూడా సిద్ధంగా వుండాలి.

**ప్రాధాన్యతలు:**

**దేవునికి మహిమ తీసుకురావాలి:**

- యేసు యొక్క ఆధిపత్యాన్ని గొప్ప చేయాలి - ముఖ్యంగా ఆయన మరణం మరియు పునరుద్ధానములు.
- పరిశుద్ధ గ్రంధమే కేంద్ర బిందువు - ప్రకటించుట మరియు వివరించుట. దైవిక ప్రత్యక్షత లోబడాలి.
- ప్రార్ధన - ప్రారంభించక ముందు యేసు ప్రార్ధించెను.
- Barnsley ప్రజలను యేసుప్రభువు లోనికి మార్చాలనే తీవ్రమైన కోరిక ఉండాలి.
- దేవుడు లేని సమాజంలో, దేవునిచే పంపబడిన సంఘంగా మనం నివసించాలి.
- సువార్త ఆధారితంగా, దైవిక జీవితాలు కలిగిన కొత్త సంఘంగా మనం జీవించగలిగితే - అదే ఇతరులను ఆకర్షిస్తుంది.
- దేవుని కొరకు తెగింపు తో కూడిన విశ్వాసము.
- సమర్ధవంతమైన మరియు బలమైన నాయకత్వం – చిన్న విషయాలు పెద్ద విషయాలను ప్రభావితం చేస్తుంది.
- సమర్ధవంతమైన మరియు బలమైన సంఘ పరిచర్య - ప్రతి ఒక్కరు వారికి ఇవ్వబడిన దైవిక తలాంతులను ఉపయోగిస్తూ, వాటిలో నైపుణ్యతను అభివృద్ధి చేసుకోవాలి. మనమందరమూ ఏదో ఒక దాని కొరకు నియమింపబడ్డాం. వారికి ఏ తలాంతులు ఇవ్వబడ్డాయి, ఎందుకు?
- మెథడిస్ట్ సంఘాన్ని, Barnsley ని, మరియు Barnsley లో ఉండే ఇతర సంఘాలను గౌరవించాలి.

**వ్యూహం:**

- **ఆదివారం క్రమంగా కూడుకొనుట** - బలమైన పరిశుద్ధ గ్రంధ వివరణ (చిన్న సంభాషణలతో మొదలయ్యి) తో పాటు ప్రశ్న, జవాబులు మరియు ఆరాధన, ప్రార్ధన, సాక్ష్యం. 0-11 సంవత్సరాలవారికి విడివిడి తరగతులు. ఆహారము లేక భోజనం.
- **క్రమంగా వారం మధ్యలోని గ్రోత్ గ్రూప్స్ (Growth Groups)** - పరిశుద్ధ గ్రంధంపై బలమైన దృష్టి పెట్టడం (ఉదా: ఆదివారం చెప్పబడిన వాక్యం గురించి చర్చించుకోవడం). ఒకరికొకరు కాపరివంటి సహాయం అందించుట. కొత్తగా వచ్చిన వారి కొరకు ముఖ్యంగా ప్రార్ధన చేయడం. ఉదా: సంఘంలో జరిగే వాటికి ఆహ్వానించుట.

Growth Groups నెలకి ఒకసారి ప్రార్థించు కోవడానికి కలుసుకోవాలి. ఆదివారం సంఘానికి ఆహారాన్ని సమకూర్చాలి (క్రమాలవారీగా)

- **క్రమంగా ఇతరులకు అందుబాటులో ఉండే కార్యక్రమాలు చేయుట** - సాంఘిక (అవిశ్వాసులతో క్రైస్తవులు కలుసుకొనుట), సమయోచితమైన (విషయమునకు సంబంధించి చర్చించుట), సువార్తీకరమైన (ఉదా: క్రైస్తవత్వాన్ని గురించి వివరణ) అన్ని కలిగిన కార్యక్రమాలు.

**21వ శతాబ్దంలో ఉన్న Barnsley సంఘ వ్యక్తీకరణ:**

- **సాంకేతిక విజ్ఞానాన్ని బహుగా ఉపయోగించడం** - Website , Facebook , Podcasts ,వీటి ఉపయోగంతో సువార్తను కొత్త వారికి అందించడం, అలానే ఇతరులకు శిష్యరికం చేయడం.

- **ప్రత్యేకంగా ఒక జనసమూహంపై దృష్టి పెట్టడం** - నూతన సంఘం పిల్లలను, యౌవ్వనస్తులను, తల్లి లేక తండ్రి మాత్రమే పిల్లలను పెంచే అలాంటి వారికి మరియు వృద్ధులను ఎక్కువ పరిగణించాలి.

- **అవసరంలో ఉన్న వారికి చేయూతనివ్వడం** - ఉదా: Street Pastors పని, ఆశ్రయం లేని వారికి ఆశ్రయం కల్పించడం, ఆర్థికంగా చిదికిపోయిన వారికి సహాయం అందించడం మరియు విదేశాల పరిచార్యకు సహాయపడుట

- **Apologetics** - సువార్తను సృజనాత్మకమైన మార్గాలలో వాదించడం, చర్చించడం ద్వారా ఇతరులకు అందించడం. మనుష్యుల ఆలోచనలను గెలవాలి - క్రైస్తవత్వం సత్యమైనది మరియు జీవితాన్ని మార్చేది అని.

- **పనిచేసే స్థలం** - పనిచేసే స్థలాల్లో సమర్థవంతమైన సాక్షులుగా క్రైస్తవులను నూతన సంఘం తయారయ్యేలా సహాయం చేస్తుంది. ఉదా: ఆదివారం సంఘానికి వస్తారేమో అని అడగటం మరియు సంఘం వారి కొరకు ప్రార్థన చేస్తుంది అని చెప్పడం.

**ఇతర ఉత్ఘాటనలు:**

- ముఖ్యమైన కేంద్రభాగానికి కట్టుబడి ఉండి, ఇతర అలోచనలు తీసుకోవడానికి అణువుగా ఉండాలి.
- సువార్త కొరకు డబ్బును ఇవ్వడం
- ఇంకో సంఘాన్ని ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా మొదలుపెట్టేలాగా ఆలోచన చేయాలి - Barnsley ని యేసు కొరకు సంపాదించుట కొరకు
- 'వ్యాపార సంబంధిత సమావేశాలు' ఎంత తక్కువ పెట్టుకుంటే అంత మంచిది. నూతన సంఘానికి కావాల్సిన పరిచారక బృందం ప్రధానమైనదై మరియు చిన్నదై ఉండాలి.

- కలిసిమెలిసి ఉండటానికి ఇష్టపడే సంఘంగా ఉండాలి- అన్ని వయస్కుల వారితో మరియు అన్ని కుటుంబాలతో (ఆహారం పంచుకోవడం, జన్మదినాలు జరుపుకోవడం, ఫోటోలు తీసుకోవడం, నవ్వుకోవడం, కలిసి అల్లరి చేయడం).

**సవాళ్లు:**

- స్థలం - ఎక్కడ కలుస్తాం? ఏ సమయానికి కలుస్తాం?
- కొత్త సంఘం యొక్క పేరు ఏమిటి (స్వచ్ఛంద హోదాను తెచ్చుకోవడం)
- నాయకత్వపు జట్టును నిర్మించడం - నాయకులు నమ్మకత్వం మరియు ప్రేమలను మాదిరిగా చూపిస్తూ నడిపించాలి. నాయకునికి ప్రాముఖ్యంగా ఉండవలసినది 'గుణం' - 1 తిమోతి 3:1-13 మరియు తీతుకు 1:6-9 చుడండి.
- కొత్త వాళ్ళను మనం ఎలా ఆకర్షిస్తాం? వారితో స్నేహం చేయడం, సంఘ కార్యక్రమాలకు ఆహ్వానించడం, మంచిగా ప్రచారం చేయడం
- ఆర్థికంగా భద్రంగా ఉండటం.
- నూతన సంఘాన్ని ప్రభువు పనికి ప్రత్యేకించడం, ప్రచారం చేయడం, ప్రారంభించడం చేయాలి (నూతన సంఘాన్ని ప్రారంభించుటకు ఒక్క అవకాశమే లభిస్తుంది).

**ముగింపు:**

చిన్న ప్రారంభం (ఆవగింజ సారూప్యతను పోలి), సాధారణంగా ఉంచి, గొప్ప దేవునిపై విశ్వాసం ఉంచాలి.

ఈ పై పునాది వంటి ఆది దర్శన పత్రం ఉన్నప్పటికీ, దానిని ఇంకా సులభమయ్యే స్థితికి ఈ విధంగా దించడం జరిగింది:

**దర్శనం**: Barnsley లో ఇతర సంఘాలతో కలిసి, ప్రతి ఒక్కరికి యేసు క్రీస్తు సువార్తను అందజేయాలి.

**ముఖ్య ఉద్దేశం**: దేవుని పరిశుద్ధ గ్రంథంలోని దేవుని వాక్యం ద్వారా మరియు ఇతర క్రైస్తవుల మాదిరి ద్వారా స్ఫూర్తిని పొందుతూ ప్రతీ ఒక్కరం క్రీస్తు కేంద్రీకృతమైన జీవితాలను నిజమైనదిగా, ప్రస్తుతానికి సంబంధించినదిగా మరియు ప్రత్యేకమైనదిగా జీవించాలి.

**విలువలు**: సంఘంగా అందరు కలిసిమెలిసి ప్రేమగా ఉంటూ, క్రీస్తుతో మరియు ఆయన మార్గాలతో ఏకమై, సంఘం అనగా భవనాలు కాదు మనుష్యులు అనేది గుర్తుపెట్టుకోవాలి.

**ముగింపు:**

దర్శనం అనే భాష వ్యాపార సంబంధమైనదిగా అనిపించవచ్చు. కాని మనం ఇప్పుడు వరకు చూచినట్టు అలానే రెండవ భాగంలోని ఉదాహరణలు చూడటం ద్వారా దర్శనం అనేది పరిశుద్ధ గ్రంధానికి సంబంధించినది అని

తెలుసుకుంటాం. చాలా మందికి వారికి తెలీకుండానే స్థానిక సంఘం గురించి ఒక దర్శనం కలిగి ఉండవచ్చు. ఉదా: వచ్చే 5 సంవత్సరాలలో నీ సంఘంలో ఏమి చూడాలని కోరుకుంటున్నావు? ఆ నిరీక్షణను ఏ విషయాలు ఆటంకపరుస్తున్నాయి? కనుక ఇది వారిలో ఉండే అంతరంగిక చిత్రంగా ఉన్నప్పటికీ, వారు దానిని చాలాసార్లు తెలియజేయలేకపోవచ్చు.

దర్శనం మరియు ముఖ్య ఉద్దేశం లోని వివరణలు రెండు ఒకటి కాకపోయినా, వాటికి కొంచెం సారూప్యం ఉన్నదని గుర్తించుకోవాలి (ఆది గేట్వే దర్శన పత్రం నుంచి తీసుకోబడింది). దర్శన వివరణ దూరమైనదిగా, ప్రస్తుతానికి మనం అందుకోలేనిదిగా ఉన్నది, కాని ముఖ్య ఉద్దేశం వివరణ స్థానిక సంఘం ఎలా ఉండాలి అని, పనిచేసేదై ఉండాలి అనేది వివరిస్తూ ఉంది. ముఖ్య ఉద్దేశం, దర్శనం చేత స్ఫూర్తి చెందుతూ, ఆ దర్శనం యొక్క సంపూర్ణ నేరవేర్పుకు పునాదిరాళ్ళను అందజేస్తూ, నిజమైన దర్శనాన్ని సాధిస్తుంది.